TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD

ఎడిటర్ శివ కుమార్ బిఎస్ | సంపుటి : 1 సంచిక : 04 | శనివారం, జూలై 18, 2026 , | పేజీలు - 4 | వెల: 5/-

## "ఆర్ఎస్ఎస్-100"

### 'సేవ, ఐక్యత, త్యాగం శతాబ్ది' పుస్తకాన్ని ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి







**ఆదాబ్ సైబరాబాద్, న్యూఢిల్లీ:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది సందర్భంగా రూపొందించిన 'ఆర్ఎస్ ఎస్ ఏ100: సేవ, ఐక్యత, త్యాగం శతాబ్ది' పుస్తకాన్ని భారత ఉపరాష్ట్రపతి సి.పీ. రాధాకృష్ణన్ శుక్రవారం ఉపరాష్ట్రపతి భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత వందేళ్లుగా ఆర్ఎస్ఎస్ సేవాభావం, జాతీయ ఐక్యత, జాతీయ చైతన్యాన్ని బలోపేతం చేస్తూ దేశ నిర్మాణంలో విశిష్ట పాత్ర పోషించిందన్నారు. సేవ, ఐక్యత, త్యాగం అనే విలువలతో తరతరాల స్వయంసేవకులకు స్ఫూర్తిగా నిలిచిందని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్‌ను ఇతరుల సంక్షేమం కోసం నిరంతరం ప్రవహించే పవిత్ర గంగానదితో పోల్చిన ఉపరాష్ట్రపతి, సంఘ్ నిర్వహించే శాఖలు యువతలో వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, జాతీయ భావనను పెంపొందించే కేంద్రాలుగా పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంసేవక్‌గా ప్రారంభమైన తన ప్రయాణాన్ని 'ప్రధాన్ సేవక్'గా కొనసాగిస్తూ, 'సేవ' మరియు 'దేశం ముందుగా' అనే సిద్ధాంతాలను పాలనలో ప్రధానంగా అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఢిల్లీ శాసనసభ స్పీకర్ విజేందర్ గుప్తా, ఐజీఎన్‌సీఏ అధ్యక్షుడు రామ్ బహదూర్ రాయ్, ఆర్ఎస్ఎస్ క్షేత్ర సంఘ్‌చాలక్ పవన్ జిందాల్, పుస్తక రచయితలు శ్యామ్ జాజు, అనుపమ్ త్రివేది తదితరులు పాల్గొన్నారు.

## సరూర్‌నగర్‌లో యువ సంగ్రామ సదస్సుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్




**సరూర్‌నగర్:** బీఆర్ఎస్ సరూర్‌నగర్‌లో నిర్వహించనున్న యువ సంగ్రామ సదస్సుకు హైకోర్టు షరతు లతో కూడిన అనుమతి మంజూరు చేసింది. శాంతియుతంగా ఈ సదస్సు నిర్వహి ంచుకోవాలని హైకోర్టు ఆదేశించింది. రహదారుల దిగ్బంధం, రెచ్చగొట్టే విధానం ఉండొద్దని హైకోర్టు స్పష్టం చేసింది. వివ రాల్లోకి వెళితే,సభకు పోలీసుల నిరాకరణ : సరూర్‌నగర్ ఇండోర్ స్టేడి యంలో బీఆర్ఎస్ సదస్సు నిర్వహి ంచడా నికి ఏర్పాట్లు చేసుకుంది. యువ సంగ్రామ సదస్సు పేరుతో దీన్ని నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుకు పోలీసులు అనుమతి నిరాక రించారు. దీంతో బీఆర్ఎస్ నేతలు హైకో ర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశా రు. ఈ పిటిషన్‌పై జస్టిస్ టి.మాధవీ దేవి విచారణ చేపట్టారు

## యువ సంగ్రామ సదస్సుకు హైకోర్టు అనుమతి



**హైదరాబాద్, జులై 17:** బీఆర్ఎస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన యువ సంగ్రామ సదస్సుకు తెలంగాణ హైకోర్టు శుక్రవారం అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. ' (జూలై 18) సరూర్‌నగర్ స్టేడియంలో జరగబోయే యువ సంగ్రామ సదస్సును అడ్డుకొని, నిరుద్యోగ యువత గొంతు నొక్కుదామని ప్రయత్నించిన రేవంత్ రెడ్డి కుట్ర విఫలమయ్యింది. కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి నిరాకరిస్తే... గౌరవ హైకోర్టు ప్రజాస్వామ్య హక్కులను కాపాడుతూ, సదస్సుకు అనుమతి ఇచ్చింది'.'కాంగ్రెస్ ఎన్ని అవరోధాలు సృష్టించినా... యువత తరఫున బీఆర్ఎస్ పార్టీ గళం విప్పుతూనే ఉంటుంది. యువతీ యువకులారా.. తరలిరండి.. సరూర్‌నగర్ స్టేడియం వేదికగా కాంగ్రెస్ మోసాలను ఎండగడదాం. రేవంత్ సర్కార్ మెడలు వంచుదాం. హామీల అమలుకు జంగ్ సైరన్ పూరిద్దాం. ఛలో సరూర్‌నగర్ స్టేడియం. రేపు ఉదయం 10 గంటలకు' అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్నిక వేళ ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేదని బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది. ముఖ్యంగా యువతకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కార్ అమలు చేయలేదని విమర్శించింది. అందుకోసం జులై 18వ తేదీన సరూర్ నగర్ స్టేడియం వేదికగా యువ సంగ్రామ సదస్సు నిర్వహించాలని ఆ పార్టీ నిర్ణయించింది. ఈ సదస్సుకు హాజరుకావాలని యువతకు పిలుపునిచ్చింది. ఈ సదస్సు కోసం బీఆర్ఎస్ పార్టీ ఏర్పాట్లు చేసింది.

## తెలంగాణలో కరెంట్ కోతల




**హైదరాబాద్, జులై 17:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న విద్యుత్ కోతలపై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాలు, నిర్లక్ష్యం వల్లే రాష్ట్రంలో కరెంట్ కష్టాలు మొదలయ్యాయని ఆయన విమర్శించారు. 7,180 మెగావాట్ల కెపాసిటీ ఉంటే.. సగం కూడా లేదు!తగ్గిపోయిన ఉత్పత్తి: తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 7,180 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యం (ఝుజూఝుఎఔఎ) మన ప్లాంట్లకు ఉందని హరీష్‌రావు చెప్పారు. కానీ, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రస్తుతం కేవలం 3,100 మెగావాట్లు మాత్రమే కరెంట్ ఉత్పత్తి చేస్తున్నారని మండిపడ్డారు. బొగ్గు కొరత: థర్మల్ పవర్ స్టేషన్లలో (బొగ్గుతో నడిచే కరెంట్ కేంద్రాలు) తీవ్రమైన బొగ్గు కొరత ఉందని.. బొగ్గు లేకపోవడం వల్లే కరెంట్ ఉత్పత్తి ఆగిపోయిం ని ఆయన ఆరోపించారు. ఎల్‌నినో పై అశ్రద్ధ: వాతావరణ మార్పుల వల్ల 'ఎల్‌నినో' (వర్షాలు పడకపోవడం) వస్తుందని ముందే తెలిసిన ప్పటికీ, ప్రభుత్వం ఎలాంటి ముందస్తు ప్రణాళి కలు చేసుకోలేదని హరీష్‌రావు విమర్శించారు. నీళ్లు లేవు: ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రధాన రిజర్వాయర్లలో కేవలం 33 శాతం మాత్రమే నీటి నిల్వలు ఉన్నాయని.. దీనివల్ల లనష్టపోతున్నారని హరీష్‌రావు చెప్పారు. వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## తెలంగాణ కేబినెట్ భేటీ ప్రారంభం - పలు కీలక అంశాలపై చర్చ

- సచివాలయంలో సీఎం రేవంత్ అధ్యక్షతన కేబినెట్ భేటీ ప్రారంభం
- పలు ప్రాజెక్టులకు సవరించిన అంచనాలపై చర్చిస్తున్న మంత్రివర్గం
- పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల గురించి మంత్రివర్గంలో ప్రధానంగా చర్చ




సచివాలయంలో మంత్రి వర్గ సమావేశం ప్రారంభమైంది. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల రెండు ప్యాకేజీలకు సవరించిన అంచనాలపై కేబినెట్ ప్రధానంగా చర్చిస్తోంది.? పలు ప్రాజెక్టులకు సవరించిన అంచనాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. మెట్రో విస్తరణ విషయంలో కేంద్ర వైఖరి, బుల్లెట్ రైళ్ల అలైన్‌మెంట్ల అంశంపై మంత్రివర్గంలో చర్చించనున్నారు.పలు కీలక అంశాలపై చర్చించే అవకాశం : మరికొన్ని సాగునీటి ప్రాజెక్టుల సవరించిన అంచనాలు, భూసేకరణపైనా కేబినెట్ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ప్రాజెక్టుల సవరించిన అంచనాలకు సంబంధించిన అంశాలపై అజండాలో రావడం లేదని గత కేబినెట్ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో ఇవాళ్టి భేటీలో వాటికి ప్రాధాన్యమివ్వనున్నట్లు తెలుస్తోంది. ధరణి పోర్టల్ ద్వారా జరిగిన అక్రమాలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) వేసే అంశంపైనా కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది.పలు జిల్లాల్లో యజమానాలకు సమాచారం లేకుండానే భూములు చేతులు మారినట్లు అసైన్డ్ భూములు బదలాయించినట్లు గుర్తించారు. వాటిపై విచారణ జరిపే అంశం చర్చకు రానున్నట్లు తెలుస్తోంది. ఎల్‌నినో ప్రభావం, రైతుల ఎదుర్కొంటున్న పరిస్థితులు, వ్యవసాయ శాఖ సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అమలు, అన్నదాతలకు అవగాహన కల్పించే విషయాలపై చర్చించి అధికారులకు దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది. హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధిలో ఎల్ఐజీ పథకానికి పేరు, లోగో, ఫ్లాట్ల డిజైన్లపై చర్చించనున్నట్లు తెలుస్తోంది

## తొలి హైడ్రోజన్ రైలు ప్రారంభం




**న్యూ ఢిల్లీ :** దేశంలోనే మొట్టమొదటి హైడ్రోజన్ పవర్డ్ రైలును ప్రధాని మోదీ శుక్రవారం హర్యానాలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు హర్యాలోని జింద్, సోనిపట్ మధ్య (89 కి.మీ) నడవనుంది. పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనాన్ని కాపాడుకోవడానికి రైల్వే వ్యవస్థలో ఇది ఒక చరిత్రాత్మక ముందడుగు అని ఈ సందర్భంగా ప్రధాని మోదీ అన్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో దీన్ని తయారు చేయడం దేశ గర్వకారణమని వెల్లడించారు. అధునాతన రైల్వే ఇంజినీరింగ్‌లో దేశ సామర్థ్యాలకు ఇది నిదర్శమని కొనియాడారు.ఇదిబొగ్గు, డీజిల్ అవసరం లేకుండా కేవలం హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ టెక్నాలజీతో నడుస్తుంది. ఇది రైలును ముందుకు నడపటానికి హైడ్రోజన్‌ను విద్యుత్తుగా మారుస్తుంది. ఈ ప్రక్రియలో ఉప ఉత్పత్తిగా కేవలం నీటి ఆవిరి మాత్రమే వెలువడుతుంది. దీనివల్ల రైలు నడుస్తున్నప్పుడు కార్బన్ ఉద్గారాలు సున్నా గా ఉంటాయి. పర్యావరణహితంగా 'నమో గ్రీన్‌రైలు' పేరుతో నడిచే ఈ రైలుకు 10 కోచ్‌లు, 3200 హెచ్‌పీ ఇంజిన్ ఉన్నాయి. ఈ రైలు సుమారు గంటకు 110 కి.మీ వేగంతో ప్రయాణిస్తుంది. ఈ రైలులో దాదాపు 2600 మంది ప్రయాణికులు ప్రయాణం చేయవచ్చు. ఈ రైలును చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (×జఖీ) నిర్మించింది. దీంతో హైడ్రోజన్ ఆధారిత రైళ్లను నడుపుతున్న ప్రపంచంలో అతికొద్ది దేశాల సరసన భారత్ నిలిచింది.ప్రపంచంలో మొట్టమొదటి హైడ్రోజన్ రైలు జర్మనీలో నడిపారు. ఆ తరువాత జపాన్, చైనా, యూఎస్‌లలో కూడా హైడ్రోజన్ రైళ్లను ప్రారంభించారు.

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ భేటీ




**అమరావతి, జులై 17:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు కొన్ని రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశమైంది. సభలో అనుసరించాల్సిన వ్యూహాలతోపాటు చర్చించాల్సిన అంశాలపై వారు చర్చిస్తున్నారు. ఈ భేటీకి పార్లమెంట్ ఉభయ సభలకు చెందిన టీడీపీ ఎంపీలు హాజరయ్యారు. పార్లమెంటరీ వర్షాకాల సమావేశాలు జులై 20న ప్రారంభమవుతాయి. ఆగస్ట్ 13వ తేదీతో ముగుస్తాయి. ఈ అంశాలపై వారు చర్చిస్తున్నారు. ఆ వివరాలు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పురోగతి, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, నిర్వాసితుల పునరావాస కార్యక్రమాలు. రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునరుద్ధరణ, మౌలిక సదుపాయాల కల్పనతోపాటు పెట్టుబడుల ఆకర్షణ.రాయలసీమకు సాగునీటిని అందించేందుకు చేపట్టాల్సిన గోదావరి - పెన్నా నదుల అనుసంధాన ప్రక్రియ, కార్యాచరణ.

## న్యాయవాదుల సంక్షేమానికి తెలంగాణ భేష్




**ఢిల్లీ:** న్యాయవాదుల సంక్షేమం కోసం తెలం గాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సుప్రీ ంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ ప్రశంసించారు. న్యాయ వాదుల సంక్షేమ నిధిని రూ.100 కోట్లతో ఏర్పాటు చేయడం అభినం దనీయమని పేర్కొన్నారు. న్యా యవా దుల సంక్షేమానికి సంబంధించి తెలం గాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌పై విచారణ సందర్భంగా సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న న్యాయవాదుల సంక్షేమ పథకాల వివరాలను సీజేఐ ధర్మాసనానికి అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వివరించారు.ఈ సంద ర్భంగా న్యాయవాదుల సంక్షేమం కోసం తెలం గాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ప్రభుత్వం అఫిడవిట్‌లో పేర్కొంది. కెనరా బ్యాంకులో రూ.100 కోట్ల శాశ్వత కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేశామని, దీనిపై వచ్చే వడ్డీ ద్వారా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపింది. అలాగే 2022 నుంచి 2026 వరకు న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్‌కు అదనంగా రూ.7 కోట్ల నిధులను కేటాయించినట్లు వెల్లడించింది. రాష్ట్రంలో సుమారు 50 వేల మంది న్యాయవాదుల కుటుంబాలకు ఉచిత ఆరోగ్య, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించింది. ప్రతి న్యాయవాది కుటుంబానికి రూ.2లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా సౌకర్యం అందిస్తున్నామని ప్రభుత్వం పేర్కొంది.

## కుటుంబ కలహం విషాదం.. బావిలో దూకి తల్లి, కుమార్తె మృతి.. కుమారుడు సురక్షితం



**ఆదాబ్ సైబరాబాద్ శంకర్‌పల్లి:** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. వ్యవసాయ కూలీగా పనిచేస్తున్న సుధాకర్‌కు గురువారం రాత్రి భార్య వసంతతో కుటుంబ కలహం జరిగినట్లు సమాచారం. అనంతరం మనస్తా పానికి గురైన వసంత (35) తన కుమార్తె నవ్య (15), కుమారుడు వరుణ్ (10)తో కలిసి పొలం సమీపంలోని వ్యవసాయ బావిలో దూకినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో వరుణ్ బావిలోని చెట్టు కొమ్మను పట్టుకుని బయటపడడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. అయితే వసంత, ఆమె కుమార్తె నవ్య బావిలో మునిగి మృతి చెందారు. మృతురాలు వసంత స్వస్థలం వికారాబాద్ జిల్లా యాలాల మండలం సంగం గ్రామం కాగా, ప్రస్తుతం కొత్తపల్లి గ్రామంలో నివాసం ఉంటోంది. నవ్య కొత్తపల్లి పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది. సమాచారం అందుకున్న శంకర్‌పల్లి పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

## కమ్యూనిస్టు ప్రణాళికపై స్టడీ సర్కిల్



**ఆదాబ్ సైబరాబాద్, ఇసిఐఎల్ :** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ కార్యాలయంలో ప్రముఖ రచయిత రామిశెట్టి రోశయ్య రచించిన 'కమ్యూనిస్టు ప్రణాళిక--ఆచరణ' పుస్తకంపై స్టడీ సర్కిల్ నిర్వహించారు. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గౌడుగు యాదగిరిరావు సమన్వయం వహించగా, కృష్ణమాచార్యులు పుస్తకంలోని ప్రధాన అంశాలను వివరించారు. కార్ల్ మార్క్స్, ఎంగెల్స్ సిద్ధాంతాలు, వర్గపోరాటాలు, శ్రామికుల పాత్ర, పెట్టుబడిదారీ వ్యవస్థ, సామ్రాజ్యవాద యుద్ధాలపై పుస్తకంలోని విశ్లేషణలను వివరించారు. చర్చలో శివన్నారాయణ, బంగారు ఆచార్యులు, హరిప్రసాద్, జయరాజ్, శారద, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొని అభిప్రాయాలు వెల్లడించారు. రామిశెట్టి రోశయ్య మరిన్ని రచనలు చేయాలని యాదగిరిరావు కోరారు. జూలై 24న 'భావ ప్రకటన స్వేచ్ఛ--నయా ఫాసిస్టు ధోరణులు' అంశంపై జరిగే సెమినార్‌కు కుటుంబ సమేతంగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు సాహితీ, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా మహేందర్ యాదవ్



**ఆదాబ్ సైబరాబాద్, మేడ్చల్ :** మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన మహేందర్ యాదవ్‌ను బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి అభినందించిన ఆయన, పార్టీ బలోపేతంతో పాటు ఓబీసీ వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. ఓబీసీ వర్గాల సామాజిక, రాజకీయ సాధికారతకు బీజేపీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మహేందర్ యాదవ్ మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఓబీసీ వర్గాల సంక్షేమం, పార్టీ విస్తరణ కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కమల్, జోగారావు, సంతోష్ గుప్తా, సన్నీ, లిఖిత్ యాదవ్, యాదగిరి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి సమస్యలపై జీఓసీతో ఎమ్మెల్యే భేటీ



**ఆదాబ్ సైబరాబాద్, మల్కాజ్‌గిరి :** నియోజకవర్గంలోని పెండింగ్ ప్రజా సమస్యల పరిష్కారానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శుక్రవారం బొల్లారంలోని తెలంగాణ--ఆంధ్ర సబ్ ఏరియా జీఓసీ శ్రీనివాస్ (వీఎస్ఎం)తో సమావేశమయ్యారు. మచ్చబొల్లారంలో డంపింగ్‌యార్డు కోసం ఆర్మీ భూమి కేటాయింపు, ఏఓసీ అదనపు రోడ్ల పనులకు వర్కింగ్ పర్మిషన్, కౌకూర్ జడ్పీ పాఠశాల కాంపౌండ్‌వాల్ వివాదం, యాప్రాల్‌లో చర్చి--పాఠశాల మార్గంలో బస్సుల రాకపోకలకు అనుమతులు, కౌకూర్‌లో ఆర్మీ శిక్షణ పేలుళ్లతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, కౌకూర్--సింగాయిపల్లి మార్గానికి అనుమతుల అంశాలపై వినతిపత్రాలు అందజేశారు. సమస్యలను సానుకూలంగా పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని జీఓసీ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.


# ఎస్ఐఆర్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

- బీఆర్ఎస్ నాయకులు, బీఎల్ఏలతో సమీక్ష సమావేశం

**ఆదాబ్ సైబరాబాద్, శేరిలింగంపల్లి:** కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని గచ్చిబౌలి, కొండాపూర్ డివిజన్లలో బీఆర్ఎస్ నాయకులు, బీఎల్ఏలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, బీఎల్ఏలపై ఉందన్నారు.

బీఎల్ఏలు, బీఎల్‌వోలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఓటర్ల వివరాల్లో తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. అందుబాటులో లేని ఓటర్ల సమాచారాన్ని సేకరించి సంబంధిత అధికారులకు అందించి వారి ఓటు హక్కు పరిరక్షణకు కృషి చేయాలని తెలిపారు. ఎస్ఐఆర్ గడువును వచ్చే నెల 3వ తేదీ వరకు పొడిగించిన నేపథ్యంలో అర్హులైన ఒక్క ఓటరు కూడా మిస్ కాకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఓటు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధ హక్కు అని, అధికారులు ఇంటింటికి వచ్చినప్పుడు సందేహాలు నివృత్తి చేసుకుని దరఖాస్తులను సక్రమంగా నింపి అందజేసేలా సహకరించాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో విజయం సాధించాలంటే ప్రజల ఓటు హక్కును పరిరక్షించడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో కార్పొరేటర్, ఎమ్మెల్యే స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో డివిజన్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, బీఎల్ఏలు పాల్గొన్నారు.



# నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకానికి శ్రీకారం

- వెబ్‌వేదికను ప్రారంభించిన భట్టి
- ఉద్యోగులు, పెన్షనర్లు, కుటుంబ సభ్యులకు నగదు రహిత వైద్య సేవలు

**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు నాణ్యమైన వైద్య సేవలను మరింత సులభంగా అందించేందుకు రూపొందించిన నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకం వెబ్‌వేదికను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుక్రవారం సచివాలయంలో ప్రారంభించారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమక్షంలో ఈ పథకాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు.

ఈ పథకం ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు పొందనున్నారు. వెబ్‌వేదిక ద్వారా లబ్ధిదారుల నమోదు, గుర్తింపు, వైద్య సేవల వినియోగం, ఆసుపత్రుల అనుసంధానం తదితర సేవలను ఒకేచోట అందుబాటులోకి తీసుకువచ్చారు. వైద్య సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించడమే ఈ పథకం లక్ష్యమని అధికారులు తెలిపారు. కార్యక్రమానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధ్యక్షత వహించారు. ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ నిధి మండలి సభ్యులు, ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, పెన్షనర్ల సంఘాల నాయకులు, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# 'మై భారత్ వీక్షిత్ భారత్ రిజిస్ట్రేషన్ డ్రైవ్' పోస్టర్‌ను ప్రారంభించిన వికారాబాద్ కలెక్టర్ దీపక్ తివారి

**అదాబ్ సైబరాబాద్, వికారాబాద్ జిల్లా :** వికారాబాద్ కలెక్టర్ దీపక్ తివారీ బుధవారం కలెక్టరేట్‌లో 'మై భారత్ -- వీక్షిత్ భారత్ ఇంటెన్సివ్ యూత్ రిజిస్ట్రేషన్ అండ్ అవేర్‌నెస్ డ్రైవ్' పోస్టర్‌ను అధికారికంగా ప్రారంభించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట చారి, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్‌డిఓ) వాసు చంద్ర, ట్రైనీ కలెక్టర్ సచిన్ బసవరాజ్ గట్టు, వికారాబాద్ జిల్లా 'మై భారత్' డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి స్నేహల్ బసుత్కర్, మరియు 'మై భారత్' సిబ్బంది సభ్యుడు శ్రీశైలం యాదవ్ సమక్షంలో ఈ పోస్టర్‌ను ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా యువత 'మై భారత్' పోర్టల్‌లో నమోదు చేసుకుని, దేశ నిర్మాణం, స్వచ్ఛంద సేవ, నైపుణ్యాభివృద్ధి, మరియు యువత భాగస్వామ్య కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. 'విక్షత్ భారత్' దార్శనికతకు దోహదపడే అర్థవంతమైన అవకాశాలతో యువతను అనుసంధానించడమే ఈ రిజిస్ట్రేషన్ డ్రైవ్ లక్ష్యమని ఆయన చెప్పారు. జిల్లా వ్యాప్తంగా నమోదు వ ంరియు అవగాహన కార్యక్రమాన్ని ఘన విజయం సాధించేందుకు విద్యాసంస్థలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద కార్యకర్తలు తమ మద్దతును అందించాలని అధికారులు ప్రోత్సహించారు.

# ప్రగతి నగర్‌లో 'ఉల్లాస్ బార్ యాండ్ కిచెన్' ప్రారంభం

- రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 276వ డివిజన్ ప్రగతి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఉల్లాస్ బార్ ఉ కిచెన్‌ను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన రిబ్బన్ కట్ చేసి రెస్టారెంట్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు ఏనుగుల నర్సింహారెడ్డి, నవదీప్ రెడ్డిలకు శుభాకాంక్షలు తెలియజేసిన హన్మంత్ రెడ్డి, వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఇటువంటి వాణిజ్య సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వ్యాపారవేత్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# భూదాన్ భూమి వివాదంపై బాధితుల వినతి..

- భూ సమస్య పరిష్కారనికి కృషికి బండి రమేష్ హామీ
- 800 మంది లబ్ధిదారులకు న్యాయం చేయాలని పీసీసీ ఉపాధ్యక్షుడిని కోరిన బాధితులు





**ఆదాబ్ సైబరాబాద్, కూకట్‌పల్లి:** దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూదాన్ భూమి సమస్యను పరిష్కరించి సుమారు 800 మంది లబ్ధిదారులకు న్యాయం చేయాలని బాధితులు పీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ను కలిసి వినతిపత్రం అందజేశారు. మూసాపేట ఆంజనేయనగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్‌ను కలిసిన బాధితులు, కొందరు స్థానిక రాజకీయ నాయకులు, ఐడీపీఎల్ ఉద్యోగుల అండతో సుమారు 17 ఎకరాల భూదాన్ భూమిని కబ్జా చేసి హక్కుదారులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ అధికారులు ఒత్తిళ్లకు లోనై సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. బాధితుల నుంచి పూర్తి వివరాలు తెలుసుకున్న బండి రమేష్ వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎలాంటి అక్రమాలకు లేదా ఒత్తిడులకు అధికారులు తలొగ్గినా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని, బాధితులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన నిలబడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, ఖలీమ్ ఖాన్, ఫాల్గుణరావు, చందర్‌రావు, వాసు, నారాయణ, ఆంజనేయులు, రఘువీర్, మల్లికార్జున్, వాణి, కనకమ్మ వజ్రం తదితరులు, భూదాన్ భూమి లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సోనమ్ వాంగ్చుక్ దీక్షకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ మద్దతు

- ఎన్‌టీఏ రద్దు చేయాలి..
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్

**ఆదాబ్ సైబరాబాద్, జోగులాంబ గద్వాల:** పర్యావరణవేత్త, సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్చుక్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో నిర్వహించిన సంఘీభావ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మొరుగు వీరేష్ మాట్లాడుతూ, సోనమ్ వాంగ్చుక్ ప్రాణాలకు ఏదైనా హాని జరిగితే కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.నీట్ పరీక్షల్లో చోటుచేసుకున్న అవకతవకలు,





పేపర్ లీకేజీలతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆయన ఆరోపించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీను రద్దు చేసి పారదర్శకమైన, విశ్వసనీయ పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.సోనమ్ వాంగ్చుక్ ఆరోగ్య పరిస్థితి విషమిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చల ద్వారా సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా మద్దతు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి ప్రతినిధులు పాల్గొని సోనమ్ వాంగ్చుక్‌కు సంఘీభావం ప్రకటించారు.

# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు

- జిల్లా కలెక్టర్ మను చౌదరి హామీ
- టీయూడబ్ల్యూజే ప్రతినిధులతో సమావేశం

**ఆదాబ్ సైబరాబాద్, మేడ్చల్--మల్కాజిగిరి:** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలో పనిచేస్తున్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకు మీడియా అక్రిడిటేషన్ కార్డులు అందజేస్తామని జిల్లా కలెక్టర్ మను చౌదరి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే--ఐజేయూ) ప్రతినిధులు శుక్రవారం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ రిపోర్టర్లందరికీ నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ



ఇచ్చారు. అక్రిడిటేషన్ కార్డుల జారీలో అనవసర జాప్యం లేకుండా చూడాలని, అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే నాయకులు కోరారు.
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ పూర్తి సహకారం అందిస్తుందని, జర్నలిస్టులకు ఇబ్బందులు కలగకుండా ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అందజేసే ప్రక్రియ పూర్తి అవుతుందని టీయూడబ్ల్యూజే నాయకులు తెలిపారు.ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతుల వెంకట్రాం రెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు మల్కయ్య, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవిచంద్ర, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు రామారావు, స్టాఫ్ రిపోర్టర్ రవికిరణ్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారత్ టెక్స్ 2026కు అపూర్వ స్పందన.. ప్రపంచ జౌళి వేదికగా భారత్

**ఆదాబ్ సైబరాబాద్, న్యూఢిల్లీ:** ప్రపంచంలోనే అతిపెద్ద సమగ్ర జౌళి ప్రదర్శన భారత్ టెక్స్ 2026 తొలి మూడు రోజుల్లోనే అపూర్వ స్పందనను నమోదు చేసింది. దేశీయ, అంతర్జాతీయ కొనుగోలుదారులు, పెట్టుబడిదారులు, పరిశ్రమ ప్రతినిధులు భారీగా హాజరై భారత్‌ను ప్రపంచ జౌళి, దుస్తుల తయారీ, కొనుగోలు, ఆవిష్కరణల కేంద్రంగా నిలిపారు.16 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో 1,647 మంది ప్రదర్శకులు, 95 వేలకుపైగా వ్యాపార సందర్శకులు, 138 దేశాల నుంచి 3,461 మంది ప్రతినిధులు, 11,315 మంది కొనుగోలుదారులు పాల్గొన్నారు. తొలి మూడు రోజుల్లోనే 28,500కు పైగా బీ2బీ సమావేశాలు, 100కుపైగా బీ2జీ, జీ2జీ చర్చలు జరిగాయి.వివిధ రాష్ట్రాలతో కుదిరిన 30కుపైగా అవగాహన ఒప్పందాల (ఎంఓయూల) ద్వారా సుమారు




రూ.14,300 కోట్ల పెట్టుబడులకు మార్గం సుగమమైంది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, బీహార్, మహారాష్ట్ర ప్రధాన పెట్టుబడులు ఆకర్షించగా, ఆర్‌ఈ-యూపీ సంస్థ రూ.4,800 కోట్ల పెట్టుబడి ప్రకటించింది. మొత్తం 2.8 బిలియన్ డాలర్ల విలువైన వ్యాపార ఆసక్తి వ్యక్తీకరణలు నమోదయ్యాయి.న్యూజిలాండ్, శ్రీలంక, రష్యా, కంబోడియా, పోర్చుగల్ తదితర దేశాల మంత్రులు, అమెరికా, జపాన్, యూకే, ఫ్రాన్స్, జర్మనీ, యూఏఈ సహా పలు దేశాల వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే 100కు పైగా నాలెడ్జ్ సెషన్లలో 600 మందికి పైగా నిపుణులు, విధాన నిర్ణేతలు, పరిశ్రమల ప్రముఖులు పాల్గొని సుస్థిరత, సాంకేతిక ఆవిష్కరణలు, కృత్రిమ మేధ, పెట్టుబడులు, సాంకేతిక వస్త్రాలపై చర్చించారు.భారత్ టెక్స్ 2026 ద్వారా భారత జౌళి రంగం ప్రపంచ మార్కెట్‌లో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు, పెట్టుబడులు, ఎగుమతులు, సాంకేతికత, ఉపాధి అవకాశాల విస్తరణకు కొత్త దిశను చూపిందని కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ తెలిపింది.

# సంగారెడ్డి కాంగ్రెస్‌కు షాక్..

- టీఆర్పీలోకి జగ్గారెడ్డి అనుచరుడు నీరడు ఆంజనేయులు

**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు నీరడు ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ)లో చేరారు. ఆయనతో పాటు సుమారు 30 మంది అనుచరులు కూడా టీఆర్పీ కండువా కప్పుకున్నారు.హైదరాబాద్‌లోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మన్నే రమేష్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు రవి నాయక్



పాల్గొన్నారు.ఈ సందర్భంగా నీరడు ఆంజనేయులు మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు రాజకీయ అధికారం కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న తీన్మార్ మల్లన్న నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు టీఆర్పీలో చేరినట్లు తెలిపారు. సంప్రదాయ రాజకీయ పార్టీలు బడుగు బలహీన వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని, వారికి రాజకీయ ప్రాధాన్యత కల్పించడంలో విఫలమయ్యాయని విమర్శించారు.తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై చేరుతున్నారని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, రాజకీయ సాధికారత కోసం పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో సుధాకర్, ముత్యాలు, చంద్రక్, నరేష్, శాంతికుమార్, ఎండీ సమీర్, గణేష్, తస్లీం బేగం, ఎండీ షమీం, ఎండీ షకీలా, దుర్గేష్, మురళి తదితరులు పార్టీలో చేరారు.

# మట్కా గ్యాంగ్ అరెస్ట్..

- అత్తాపూర్‌లో ఏడుగురు అరెస్ట్

**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** రాజేంద్రనగర్ జోన్ టాస్క్‌ఫోర్స్, అత్తాపూర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక దాడిలో అత్తాపూర్‌లో మట్కా (పేకాట) గ్యాంగ్‌ను పట్టుకుని ఏడుగురిని అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.17,740 నగదు, ఐదు మొబైల్ ఫోన్లు, రెండు పేకాట కార్డుల సెట్లు స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు జూలై 15 సాయంత్రం రాజేంద్రనగర్ జోన్ టాస్క్‌ఫోర్స్ బృందం అత్తాపూర్ పోలీసులతో కలిసి పాండురంగనగర్‌లోని హనుమాన్ ఆలయం వెనుక ఉన్న ఖాళీ స్థలంలో ఆకస్మిక దాడులు నిర్వహించింది.




అక్కడ ప్రభుత్వ నిషేధాన్ని ఉల్లంఘిస్తూ అక్రమంగా డబ్బుల కోసం పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో నరేష్ నాయక్, డి. సునీల్, వెంకటేష్ రాథోడ్, రాజు, ఆర్. గోపాల్, రామ్‌జీ, ఎ. ప్రవీణ్ రెడ్డి ఉన్నారు. వీరిపై క్రైం నం.816/2026 కింద బీఎన్ఎస్ సెక్షన్ 112, 3(5)తో పాటు గేమింగ్ యాక్ట్ సెక్షన్ 9(అ) ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ ఆపరేషన్‌ను రాజేంద్రనగర్ జోన్ డీసీపీ ఎస్. శ్రీనివాస్ (ఐపీఎస్) పర్యవేక్షణలో ఏడీసీపీ కె. శ్రీనివాస్ రావు, ఏసీపీ టి. శ్రీనివాస్, అత్తాపూర్ ఎస్‌హెచ్‌ఓ ఎ. సీతయ్య, రాజేంద్రనగర్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కె. రవి ఆధ్వర్యంలో పోలీసులు విజయవంతంగా నిర్వహించారు. కేసును ఛేదించిన పోలీసు బృందం పనితీరును ఉన్నతాధికారులు అభినందించి, తగిన రివార్డులు అందజేయనున్నట్లు తెలిపారు.

# సోనం వాంగ్చుక్ దీక్షకు టీఆర్పీ మద్దతు..

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**ఆదాబ్ సైబరాబాద్, ఖమ్మం :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం సామాజిక ఉద్యమకారుడు సోనం వాంగ్చుక్ చేపట్టిన నిరాహార దీక్షకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు ఈ మద్దతు ప్రకటించినట్లు టీఆర్పీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు విశ్వనాథ్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసిన నీట్ ప్రశ్నాపత్రం లీకేజ్ ఘటన విద్యా వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసిందన్నారు. ఇంతటి తీవ్ర ఘటన జరిగినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం




బాధాకరమని విమర్శించారు.విద్యా వ్యవస్థలో చోటుచేసుకున్న ఈ వైఫల్యానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్ర, పారదర్శక విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యార్థుల హక్కుల పరిరక్షణ, పారదర్శక విద్యా వ్యవస్థ కోసం తీన్మార్ మల్లన్న నాయకత్వంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని విశ్వనాథ్ గౌడ్ స్పష్టం చేశారు.

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశానుసారం అమరవీరుల స్థూపం ఆవిష్కరణ

- పనులను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు
- జులై 19వ తారీకు ఉదయం తొమ్మిదిన్నర గంటలకు అమరవీరుల స్థూపం ఆవిష్కరణ

**ఆదాబ్ సైబరాబాద్, షాద్ నగర్ :** తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ షాద్ నగర్ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ సహకారంతో నిర్మించ తలపెట్టిన అమరవీరుల స్థూపం ఈనెల 19న ఆదివారం రోజు ఉదయం 9:30 గంటలకు స్థానిక మండల పరిషత్ ఆవరణలో ఆవిష్కృతం కాబోతున్నది.ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశానుసారం షాద్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అగ్రనూరు విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,మలిదశ ఉద్యమకారుడు నడికూడ యా



దగిరి యాదవ్, మైనార్టీ సెల్ నాయకులు ఇబ్రహీం తదితరులు ఇట్టి పనులను పరిశీలించడం జరిగింది.

## వర్షాకాలంలో పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త.. ఈ సూచనలు పాటిస్తే సురక్షితంగా ఉండవచ్చు..



వర్షాకాలం పిల్లలకు ఎంతో ఇష్టమైన సీజన్ అయినప్పటికీ, ఇదే సమయంలో అనేక అంటువ్యాధుల ముప్పు కూడా పెరుగుతుంది. అధిక తేమ, నిల్వ నీరు, కలుషిత ఆహారం, కలుషిత తాగునీరు, ఎక్కువసేపు ఇంట్లో గడపడం వంటి కారణాల వల్ల వైరస్‌లు, బ్యాక్టీరియా, ఫంగస్‌లు, దోమలు వేగంగా వ్యాపిస్తాయి. ఫలితంగా వైరల్ జ్వరం, శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు, డయేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, కళ్ల కలక (కంజంక్టివైటిస్), చర్మ వ్యాధులతో బాధపడే చిన్నారుల సంఖ్య వర్షాకాలంలో పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పిల్లల్లో రోగనిరోధక శక్తి పూర్తిగా అభివృద్ధి చెందకపోవడం వల్ల వారు ఇలాంటి ఇన్‌ఫెక్షన్లకు త్వరగా గురవుతుంటారు. పాఠశాలలు, డే కేర్ కేంద్రాలు, ఆట వస్తువులు, బహిరంగ ప్రదేశాల ద్వారా సూక్ష్మక్రిములు సులభంగా వ్యాపిస్తాయి. అందువల్ల వ్యక్తిగత పరిశుభ్రత, సురక్షితమైన ఆహారం, స్వచ్ఛమైన తాగునీరు, దోమల నియంత్రణ, వయస్సుకు తగిన టీకాలు వేయించుకోవడం ద్వారా చాలా వరకు వర్షాకాల వ్యాధులను నివారించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.తేమ, నీరు నిల్వ లేకుండా చూడాలి..వర్షాకాలంలో వాతావరణంలో తేమ అధికంగా ఉండటంతో వైరస్‌లు, బ్యాక్టీరియా ఎక్కువసేపు జీవించే అవకాశం ఉంటుంది. కుండీలు, టైర్లు, బకెట్లు, నిర్మాణ ప్రదేశాలు వంటి చోట్ల నిలిచిపోయే నీటిలో దోమలు వేగంగా పెరిగి డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులను వ్యాప్తి చేస్తాయి. భారీ వర్షాల కారణంగా తాగునీరు కలుషితం కావడంతో డయేరియా, గ్యాస్ట్రో ఎంటరైటిస్, టైఫాయిడ్, హెపటైటిస్-ఎ వంటి వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. తడి దుస్తులు, తడి చెప్పులు ఎక్కువసేపు ధరించడం వల్ల ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశం కూడా అధికమవుతుంది. వర్షాకాలంలో పిల్లల్లో ఎక్కువగా కనిపించే వ్యాధుల్లో జలుబు, ఇన్‌ఫ్లుయెంజా వంటి శ్వాసకోశ వైరల్ ఇన్‌ఫెక్షన్లు ప్రధానమైనవి. జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, ముక్కు కారడం, అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి. కలుషిత ఆహారం లేదా నీటి వల్ల డయేరియా, గ్యాస్ట్రో ఎంటరైటిస్, టైఫాయిడ్, హెపటైటిస్-ఎ వచ్చే ప్రమాదం ఉంటుంది. చిన్నారుల్లో డీహైడ్రేషన్ త్వరగా వచ్చే అవకాశం ఉండటంతో వెంటనే ద్రవాలు ఇవ్వడం అవసరం.దోమల నుంచి రక్షణ..డెంగ్యూ, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు కూడా ఈ కాలంలో ఎక్కువగా కనిపిస్తాయి. అధిక జ్వరం, తీవ్రమైన ఒళ్లునొప్పులు, తలనొప్పి, చర్మంపై దద్దుర్లు, తీవ్రమైన అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొన్నిసార్లు డెంగ్యూ తీవ్రరూపం దాల్చి ఆసుపత్రిలో చికిత్స అవసరమవుతుంది. తడి దుస్తులు, తడి చెప్పులు ఎక్కువసేపు ధరించడం వల్ల ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు, అథ్లెట్స్ ఫుట్, చర్మ దద్దుర్లు, బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే పాఠశాలలకు వెళ్లే పిల్లల్లో కంజంక్టివైటిస్ కూడా సులభంగా వ్యాపిస్తుంది. వర్షాకాలంలో పిల్లలను ఆరోగ్యంగా ఉంచేందుకు తరచూ చేతులను సబ్బుతో కడుక్కునే అలవాటు చేయాలి. ముఖ్యంగా భోజనం చేసే ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత, బయట ఆడుకుని వచ్చిన తర్వాత, దగ్గిన లేదా తుమ్మిన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం ద్వారా డయేరియా, శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు.తాగునీటి విషయంలో..పిల్లలకు ఎల్లప్పుడూ మరిగించి చల్లార్చిన లేదా ఫిల్టర్ చేసిన తాగునీరు మాత్రమే ఇవ్వాలి. నీటిని నిల్వ చేసే పాత్రలు శుభ్రంగా, మూతపెట్టి ఉంచాలి. డయేరియా వచ్చినప్పుడు డీహైడ్రేషన్ రాకుండా వెంటనే ఓఆర్ఎస్ (రా-రా) ద్రావణం ఇవ్వాలి. వర్షాకాలంలో బయట లభించే ఆహారం, మూతలేని వీధి ఆహారం, ముందుగా కోసి ఉంచిన పండ్లు, ఎక్కువసేపు నిల్వ చేసిన ఆహారాన్ని పిల్లలకు ఇవ్వకపోవడం మంచిది. ఇంట్లో తాజాగా వండిన ఆహారం, బాగా కడిగిన పండ్లు, కూరగాయలే సురక్షితమైన ఎంపిక. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రతి వారం కూలర్లు, బకెట్లు, పూల కుండీలు, టైర్లు, టెర్రస్‌లను శుభ్రం చేయాలి. పిల్లలకు పూర్తి చేతుల దుస్తులు వేయించడం, దోమతెరలు లేదా పిల్లలకు అనువైన దోమల నివారణ లోషన్లు ఉపయోగించడం ద్వారా డెంగ్యూ వంటి వ్యాధులను నివారించవచ్చు. వర్షంలో తడిసిన వెంటనే పిల్లల దుస్తులు, చెప్పులు మార్చాలి. ముఖ్యంగా కాళ్ల వేళ్ల మధ్య భాగాన్ని పూర్తిగా తుడిచి పొడిగా ఉంచాలి. వర్షపు నీరు లేదా వరద నీటిలో చెప్పులు లేకుండా నడవకుండా జాగ్రత్త పడాలి.అన్ని టీకాలు తప్పనిసరి..పిల్లలకు వయస్సుకు అనుగుణంగా అన్ని టీకాలు తప్పనిసరిగా వేయించాలి. అవసరమైతే వైద్యుల సూచన మేరకు సీజనల్ ఫ్లూ వ్యాక్సిన్ కూడా వేయించుకోవచ్చు. ముఖ్యంగా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలకు ఇది ఉపయోగకరంగా ఉంటుంది. రోగనిరోధక శక్తిని మెరుగుపర్చేందుకు ఉసిరి, జామ, నారింజ వంటి విటమిన్-సి అధికంగా ఉండే పండ్లు, గుడ్లు, పప్పులు, పాలు, తక్కువ కొవ్వు ఉన్న మాంసాహారం, ఆకుకూరలు, నట్స్, విత్తనాలు, తగినంత నీరు ఆహారంలో భాగం చేయాలి. శిశువులకు తల్లిపాలు ఇవ్వడం కొనసాగించాలని నిపుణులు సూచిస్తున్నారు. తల్లిపాలల్లో ఉండే యాంటీబాడీలు చిన్నారులను అనేక ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. పిల్లలకు 48 నుంచి 72 గంటలకు మించి జ్వరం కొనసాగినా, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నిరంతర వాంతులు, తీవ్రమైన డయేరియా లేదా మలంలో రక్తం, మూత్రం తగ్గిపోవడం, డీహైడ్రేషన్ లక్షణాలు, అధిక నిద్రమత్తు, అయోమయం, జ్వరంతో పాటు దద్దుర్లు, చిగుళ్ల లేదా ముక్కు నుంచి రక్తస్రావం, తీవ్రమైన కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముందే చికిత్సను ప్రారంభిస్తే.. ముఖ్యంగా డెంగ్యూ వంటి వ్యాధుల్లో ముందస్తుగా చికిత్స ప్రారంభిస్తే తీవ్రమైన సమస్యలను నివారించే అవకాశం ఉంటుంది. వర్షాకాలంలో కొన్ని సాధారణ జాగ్రత్తలు పాటించడం ద్వారా పిల్లలను చాలా వరకు వైరల్, దోమల ద్వారా వ్యాపించే, నీటి ద్వారా సంక్రమించే, ఫంగల్ ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షించవచ్చు. పరిశుభ్రత, సురక్షితమైన ఆహారం, స్వచ్ఛమైన తాగునీరు, దోమల నియంత్రణ, సమతుల ఆహారం, అవసరమైనప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించడం ఆస్వాదించగలుగుతారు.

TGTEL/26/A4985
ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD



# మాగనూర్ 'ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ'పై ప్రజల ఆగ్రహం



**మాగనూర్:** మండల కేంద్రంలోని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల తీరుపై మాగనూరు, కృష్ణా ఉమ్మడి మండలాల వినియోగదారులు, వివిధ గ్రామాల లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వంట గ్యాస్ సిలిండర్ సకాలంలో అందక సామాన్య ప్రజలు ఆందోళన చెందుతుంటే, గ్యాస్ ఏజెన్సీ మాత్రం సిలిండర్లను బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటూ అక్రమంగా సొమ్ము చేసుకుంటుదని వారు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.
సాధారణ వినియోగదారులకు 'స్టాక్ లేదు' అని చెబుతున్న ఏజెన్సీ నిర్వాహకులు, గురువారం రాత్రి గ్యాస్ సిలిండర్లను గుట్టుచప్పుడు కాకుండా మక్తల్, ఇతరులకు అక్రమంగా తరలించి, అధిక ధరలకు అమ్ముకున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామాల నుంచి వచ్చే లబ్ధిదారులు గ్యాస్ సిలిండర్ కోసం ఫోన్ చేస్తే ఏజెన్సీ సిబ్బంది, ఆఫీస్ నిర్వాహకులు స్పందించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆఫీస్‌కు వెళ్లి అడిగితే కళ్లముందే స్టాక్ కనిపిస్తున్నా, లేదంటూ అబద్ధాలు చెబుతూ రోజులు తరబడి తిప్పించుకుంటున్నారని వావారు వాపోయారు.వినియోగదారులను తిప్పించుకుంటున్నారే తప్ప సిలిండర్లు ఇవ్వడం లేదని లబ్ధిదారులు అసహనం వ్యక్తం చేశారు. ఈ గ్యాస్ ఏజెన్సీ వచ్చినప్పటి నుంచి తిప్పలు తప్పడం లేదని, డబ్బులు కట్టినా గ్యాస్ ఇవ్వడం లేదని వారు మండిపడ్డారు. ఈ ఏజెన్సీ సర్వీసు, నిర్లక్ష్యపు సమాధానాలకు విసిగిపోయిన పలువురు వినియోగదారులు ఇప్పటికే తమ గ్యాస్ కనెక్షన్లను ఇతర కంపెనీ ఏజెన్సీలకు మార్చుకుంటున్నారు.నిరుపేదలు, గ్రామీణ లబ్ధిదారుల హక్కులను కాలరాస్తూ గ్యాస్ సిలిండర్లను దొంగదారిలో బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న మాగనూర్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీపై ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని, వినియోగదారులకు సకాలంలో గ్యాస్ అందేలా చూడాలని మండల ప్రజలు కోరారు.

## నాగోబా దేవస్థానం ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం

# కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**ఇంద్రవెల్లి :** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ గ్రామంలోని గిరిజనుల ఆరాధ్య దైవం నాగోబా దేవాలయాన్ని శుక్రవారం రాష్ట్ర ఎస్టీ, ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మెస్రం వంశీయులు నాగోబా దేవాలయ చరిత్ర, మెస్రం వంశీయుల సంప్రదాయాలు,నాగోబా జాతర విశిష్టత, గిరిజనుల ఆచార వ్యవహారాల గురించి వివరించారు. చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ నాగోబా దేవాలయం తెలంగాణ గిరిజనుల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలిచిందన్నారు. నాగోబా జాతర దేశవ్యాప్తంగా గిరిజన సంస్కృతికి ప్రతిబింబమని, గిరిజనుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచే గొప్ప వారసత్వమని పేర్కొన్నారు. గిరిజన సమాజం తమ మూలాలను, సంస్కృతిని, సంప్రదాయాలను పరిరక్షించుకుంటూ భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కమిషన్ సభ్యులు ఆలయ పరిసరాలను పరిశీలించి, దేవాలయ విశిష్టత, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ, ఎస్సీ కమిషన్ సభ్యులు, మెస్రం వంశీయుల పెద్దలు, ఆలయ అర్చకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గిరిజన నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ నగరంలో భారీ వర్షం



**వరంగల్:** వరంగల్ నగరంలో భారీ వర్షంకురిసింది. భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమ యమయ్యాయి. రోడ్లపై వర్షపు నీరు నిలవ డంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. వర్షాల ప్రభావంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదుంవుతుండటంతో అత్యవస రమైతే తప్ప బయటకు రావొద్దని అధికా రులు, పోలీసులు సూచిస్తున్నారు.

# ఫిఫా వరల్డ్ కప్ జోష్

## హైదరాబాద్‌లో బార్ల వేళల పొడిగింపు




**హైదరబాద్:** ప్రపంచవ్యాప్తంగా ఫుట్‌బాల్ ప్రేమికులను ఎంతగానో అలరిస్తున్న ఫిఫా వరల్డ్ కప్ 2026) ముగింపు దశకు చేరుకుంది. ఈనెల 19న స్పెయిన్, అర్జెంటీనా టైటిల్ కోసం తలపడనున్నాయి. అలానే జులై 18న మూడో స్థానం కోసం ఫ్రాన్స్, ఇంగ్లండ్ పోటీ పడనున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం క్రీడా అభిమానులకు, నగరవాసులకు తీపి కబురు అందించింది. జూలై 18, 19 తేదీల్లో జరిగే అత్యంత కీలకమైన మ్యాచ్‌ల వీక్షణ కోసం హైదరాబాద్ గ్రేటర్ పరిధిలో బార్ల పనివేళలను పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. జులై 18, 19 తేదీల్లో రాత్రి తెల్లవారుజామున 4:30 గంటల వరకు మద్యం విక్రయాలు జరుపుకోవచ్చు. అలాగే, జూలై 19న జరిగే గ్రాండ్ ఫైనల్ మ్యాచ్ వీక్షణ కోసం 19-20 మధ్య తెల్లవారుజామున 3:00 గంటల వరకు బార్లను తెరిచి ఉంచేందుకు అనుమతి నిచ్చారు. ఈ ప్రత్యేక వెసులుబాటు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి (కమిషనరేట్ల) పరిధిలోని లైసెన్స్ పొందిన 2బీ బార్లు, జ1 క్లబ్బులు,(టూరిజం బార్లు), మైక్రోబ్రూవరీలకు మాత్రమే వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# ఆసిఫాబాద్‌లో దారుణం

## రైల్వే స్టేషన్ సమీపంలో వృద్ధుడి దారుణ హత్య



**కొమురం భీం ఆసిఫాబాద్:** జిల్లాలో దారుణమైన ఘటన చోటుచేసుకుంది. ఆసిఫాబాద్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో ఒక వృద్ధుడిని గుర్తుతెలియని దుండగులు అత్యంత దారుణంగా హత్య చేశారు. నిందితులు వృద్ధుడి తలను, మొండాన్ని వేరు చేసి పడేయడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. ఈ ఘటనతో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు.హత్యకు గల కారణాలు, నిందితుల వివరాలు ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు. పాత కక్షలా లేక మరేదైనా వివాదమా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో ఘటనా స్థలంలో ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, మృతుడు ఎవరు అనే విషయాన్ని గుర్తించేందుకు ప్రయత్నిస్తూ విచారణను వేగవంతం చేశారు.

## మంజీరా బ్యారేజ్ గేట్లు రిపేర్ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

# వృథాగా పోతున్న నీళ్లు



**సంగారెడ్డి:** రాష్ట్రంలో ఓ వైపు కరువు పరిస్థితులు తాండ విస్తుంటే మరోవైపు ఉన్న నీటిని కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవరి హస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మ తులు చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా మంజీరా ప్రాజెక్ట్ విషయంలో కూడా అలాగే ప్రవర్తిస్తున్నది. సంగారెడ్డి జిల్లాలోని మంజీరా బ్యారేజీ గేట్లు, పిల్లర్లకు మరమ్మతులు చేయడంలో కాలయాపణ చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.సరైన నిర్వహణ లేకపోవడం వల్ల బ్యారేజ్ మనుగడ ప్రమాదంలో పడిందని రాష్ట్ర ఆనకట్టల భద్రతా సంస్థ (ఎస్డీఎస్ఓ) సైతం హెచ్చరించింది. అయినప్పటికి పాలకులు పట్టించుకోవడం లేదు. గేట్లు రిపేర్ చేయకపోవడంతో నీళ్లు వృథాగా పోతున్నాయి.
ఎల్‌నినో పరిస్థితి తెలిసి కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై నిపుణుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మంత్రి వాకిటి శ్రీహరికి అస్వస్థత

# బంజారాహిల్స్ కేర్ ఆస్పత్రిలో చికిత్స



**హైదరాబాద్:** రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి అస్వస్థతకు గురయ్యారు. రెండు రోజులుగా తీవ్ర జ్వరం, ఇన్‌ఫెక్షన్లతో బాధపడుతుండటంతో ఆయన్ను హైదరాబాద్ బంజా రాహిల్స్ లోని కేర్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం మంత్రి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. మరో రెండు రోజులు విశ్రాంతి తీసుకుంటే సరిపో తుందని పేర్కొన్నారు.

# ఘట్‌కేసర్‌కు సీఎం రేవంత్


## రూ.3.95 కోట్లతో అందెశ్రీ స్మృతి వనానికి శంకుస్థాపన



**ఆదాబ్ సైబరాబాద్, మేడ్చల్ :** రాష్ట్ర కవి అందెశ్రీ జయంతి సందర్భంగా శనివారం (జూలై 18) ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఘట్‌కేసర్‌లో పర్యటించనున్నారు. రూ. 3.95 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అందెశ్రీ స్మృతి వనంకు శంకుస్థాపన చేయనున్నారు. తెలంగాణ భాష, సాహిత్యం, సంస్కృతి వారసత్వాన్ని భావితరాలకు పరిచయం చేసే కేంద్రంగా ఈ స్మృతి వనం రూపుదిద్దుకోనుంది. కార్యక్రమానికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, కవులు, సాహితీవేత్తలు, కళాకారులు హాజరుకానున్నారు. శుక్రవారం ఏర్పాట్లను పరిశీలించిన డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# హెజెలో కంపెనీలో విషాదం

## విషయవాయువులు పీల్చి కార్మికుడు మృతి



**భూదాన్ పోచంపల్లి:** యాదాద్రి భువనగిరి జిల్లాలో విషాదం నెలకొంది. భూదాన్ పోచంపల్లి మండలం ధోతిగూడెం పరిధిలోని హేజేలో ల్యాబొరేటరీస్‌లో రియాక్టర్లను శుభ్రం చేస్తుండగా.. అందులో నుంచి వెలువడిన రసాయన విషవాయువులను పీల్చి కార్మికుడు మృతిచెందాడు. గురువారం సాయంత్రం ఈ ఘటన జరగ్గా.. కంపెనీ యాజమాన్యం ఈ విషయాన్ని బయటకు రాకుండాదాచిపెట్టింది. వివరాల్లోకి వెళతే.. ఏపీలోని అనంతపురం జిలిలా సింగనమల మంలడం ఉల్లికల్లు గ్రామానికి చెందిన అలుమూరు కృష్ణారెడ్డి (42) హెజేలో కంపెనీలో పనిచేస్తున్నాడు. కొత్త మందుల బ్యాచ్ తయారీ కోసం గురువారం సాయంత్రం రికార్టర్లను శుభ్రం చేస్తుండగా అందులో నుంచి వెలువడిన విషయవాయువులను పీల్చడంతో కృష్ణారెడ్డి అక్కడే స్పృహ తప్పి పడిపోయాడు. ఇది గమనించిన తోటి సిబ్బంది ఈ విషయాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే కృష్ణారెడ్డిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. వనస్థలిపురంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి హుటాహుటిన తరలించగా.. అప్పటికే కృష్ణారెడ్డి మరణించాడని వైద్యులు నిర్ధారించారు.కృష్ణారెడ్డి కుటుంబసభ్యులతో కలిసి హైదరాబాద్‌లోని హయత్ నగర్‌లో నివాసం ఉంటున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా, మృతుడి కుటుంబానికి యాజమాన్యం కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని కృష్ణారెడ్డి బంధువులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# బీఆర్ఎస్ యువ సంగ్రామ

# సదస్సుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్




**హైదరాబాద్ :** యూత్ డిక్లరేషన్ పేరిట యువతను వంచించిన కాంగ్రెస్ పార్టీని ఎండగట్టడానికి బీఆర్ఎస్ పార్టీ రేపు తలపెట్టిన యువ సంగ్రామ సదస్సు కు హైకోర్టు షంతులతో కూడిన అనుమతులు ఇచ్చింది . శనివారం సరూర్ నగర్ లో జరిగే సదస్సు కోసం ఇప్పటికే బీఆర్ఎస్ యువజన, విద్యార్థి విభాగాలు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాయి.
ఈ సభకు అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు గత రెండు వారాల క్రితమే పోలీసుల ను కోరగా వారి నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో బీఆర్ఎస్ నాయకులు కోర్టును ఆశ్రయించారు. అనుమతి విషయం శుక్రవారం కోర్టులో విచారణకు రాగా పరిశీలించిన న్యాయమూర్తి అనుమతి ఇవ్వాలంటూ పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. యువ సంగ్రామ సదస్సు జరగకుండా అడ్డుకోవాలని కుట్రలు చేసిన రేవంత్ సర్కార్‌కు హైకోర్టు మొట్టికాయలు వేసింది. 17 రోజులుగా అనుమతి పై నిర్ణయం ఎందుకు తీసుకోలేదంటూ కోర్టు పోలీసులను ప్రశ్నించింది.

# ఉద్యోగులు పెన్షనర్లకు గుడ్ న్యూస్

# నగదు రహిత వైద్య సేవల ప్రారంభం




**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నగదు రహిత వైద్య సేవల పథకాన్ని ప్రారంభించింది. దీనిని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చీజుఎూ పోర్టల్, డిజిటల్ హెల్త్ కార్డులు, జుఎజు ట్రస్ట్ డీడ్‌ను మంత్రులు ఆవిష్కరించారు. ఈ పథకం ద్వారా మొత్తం 17.88 లక్షల మందికి ఆరోగ్య భద్రత లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా 886 ప్రైవేట్, 114 ప్రభుత్వ ఆస్పత్రుల్లో లబ్ధిదారులకి నగదు రహిత చికిత్స పొందే అవకాశం కల్పించారు. అపోలో, యశోద, కిమ్స్, మెడికవర్, కేర్, కామినేని, కాంటినెంటల్, స్టార్, బసవతారకం వంటి కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ సేవలు పొందొచ్చు. మొత్తం 1,816 వైద్య, శస్త్రచికిత్స ప్యాకేజీలను ఈ పథకం ద్వారా అమలు చేయనున్నారు. విధానంలో కొనసాగనుంది.

శనివారం,
జూలై 18, 2026
TGTEL/26/A4985
ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD



# అంగన్‌వాడీలకు సీఎం చంద్రబాబు గుడ్ న్యూస్




**అమరావతి:** అంగన్‌వాడీ సిబ్బందికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుడ్ న్యూస్ చెప్పారు. వారికి తల్లికి వందనం పథకాన్ని వర్తింపు చేస్తున్నట్లు వెల్లడించారు. టీచర్లు, మినీ టీచర్లు, ఆయాలకు ఈ పథకాన్ని అమలు చేస్తామని ఆయన వివరించారు.

**అంగన్‌వాడీలకు అండగా కూటమి ప్రభుత్వం: మంత్రి సంధ్యారాణి**

అంగన్‌వాడీలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల చిరకాల కోరిక నెరవేరిందని అన్నారు. అర్బన్, రూరల్ అంగన్‌వాడీ సిబ్బంది అందరికి ఈ పథకం అమలు అవుతుందని తెలిపారు. అంగన్‌వాడీ సిబ్బందికి మరింత భరోసా కల్పించే నిర్ణయం ఇదని చెప్పారు.అంగన్‌వాడీల సంక్షేమానికి సీఎం ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తారని ఆమె గుర్తు చేశారు. జీతాల పెంపు, గ్రాట్యుటీ తర్వాత 'తల్లికి వందనం' వరం అని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేశ్‌కు మంత్రి సంధ్యారాణి కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్‌వాడీల కుటుం బాల తర ఫున సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు.తమను తల్లికి వందనం పథకం పరిధిలోకి తీసుకురావాల ంటూ అంగన్‌వాడీలు కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీనిపై ప్రభుత్వం సానుకూ లంగా స్పందించి.. ఈ నిర్ణయం తీసుకుంది.

# నదుల అనుసంధానాన్ని పట్టిసీమ ద్వారా సాకారం చేసిన సీఎం చంద్రబాబు దేవినేని ఉమా



**విజయవాడ:** డాక్టర్ కేఎల్ రావు కలగన్న గంగా కావేరి నదుల అనుసంధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని సీఎం చంద్రబాబు నాయుడు గోదావరి కృష్ణ నదుల అనుసంధానాన్ని పట్టిసీమ ద్వారా సాకారం చేశారని మాజీ మంత్రి దేవినేని ఉమా వెల్లడించారు. శుక్రవారం విజయవాడలో ఆయన మాట్లాడుతూ.. గతంలో వైఎస్ జగన్ పట్టిసీమను "వట్టిసీమ" అని విమర్శించారని గుర్తు చేశారు. కానీ ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత అదే పంపుల ద్వారా నీటిని ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. పట్టిసీమ నిర్మాణం సమయంలో జగన్ మమ్మల్ని అవమానించారని తెలిపారు. జగన్ పాలనలో అదే పట్టిసీమ దిక్కు అయ్యిందని వ్యంగ్యంగా అన్నారు.

అమరావతి నిర్మాణం, పట్టిసీమ విషయంలో అడ్డంకులు సృష్టించడం వల్ల రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగిందని దేవినేని ఉమా ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను, కులాలను రెచ్చగొట్టారు.. మా దిష్టి బొమ్మలను దగ్ధం చేశారని అన్నారు. సీఎం చంద్రబాబు అకుంఠిత దీక్షతో మార్చి 2025లో ప్రారంభించి.. సెప్టెంబర్‌లోనే తొలి విడతగా కొంత నీటిని డెల్టాకు మళ్లించారని చెప్పారు. ఆ తర్వాత జగన్ సొంత నియోజకవర్గం పులివెందులకు నీరు అందించి సీఎం చంద్రబాబు చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. రాయలసీమ రతనాల సీమగా మార్చేందుకు అంకురార్పణ చేయడం ద్వారానే పరిశ్రమలు కూడా ఆ ప్రాంతానికి వచ్చాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కూడా పట్టిసీమ ద్వారానే డెల్టాకు నీరు అందించడం దేవుడు రాసిన స్క్రిప్ట్ అని అభివర్ణించారు.పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీరు అందడం వల్ల చౌడు భూములు కూడా సారవంతంగా మారాయని దేవినేని ఉమా తెలిపారు. దీని వల్ల ఎకరాకు దిగుబడి 50 నుంచి 60 బస్తాలకు పెరిగిందని చెప్పారు. సాగు నీరు సమృద్ధిగా అందడం వల్ల ఎరువుల ఖర్చు తగ్గి, రైతుల ఆదాయం పెరిగిందని వివరించారు. కరువు సమయాల్లో కూడా నీటిని జాగ్రత్తగా మేనేజ్ చేస్తూ చెరువులు నింపడం, నారుమళ్లను కాపాడుకుంటున్నారని పేర్కొన్నారు. ఒకప్పుడు తక్కువ వర్షపాతంతో ఇబ్బంది పడిన రాయలసీమ.. నేడు హార్టికల్చర్ రంగంలో అద్భుతాలు చేస్తోందని వివరించారు. ఉరవకొండ వంటి ప్రాంతాల్లో రైతులు అరటి, చీని (బత్తాయి), కూరగాయలు, పూల సాగు ద్వారా కోటీశ్వరులుగా మారుతున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమా సంతోషం వ్యక్తం చేశారు.

# మంగళగిరి రైల్వేస్టేషన్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన పీఎం మోదీ పాల్గొన్న మంత్రి లోకేశ్




**గుంటూరు జిల్లా :** ఆధునీకరించిన మంగళగిరి రైల్వేస్టేషన్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. రైల్వేస్టేషన్ ప్రారంభోత్సవంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాటాడుతూ.. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద మంగళగిరి రైల్వేస్టేషన్‌ను ఆధునీకరించినట్లు తెలిపారు. వైసీపీ హయాంలో అమరావతిని పట్టించుకోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో వేగంగా రాజధాని పనులు జరుగుతున్నాయన్నారు. ఏపీని నంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆపలేదని మంత్రి వెల్లడించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమ కూడా ఏపీకి రాలేదన్నారు. పారిశ్రామికవేత్తలు పారిపోయేలా వైసీపీ పాలన సాగిందని విమర్శలు గుప్పించారు. కూటమి పాలనలో ఏపీకి పెద్దఎత్తున పెట్టుబడులు తరలి వస్తున్నాయన్నారు.

ఏపీలో అన్ని ప్రాంతాలకు పరిశ్రమలను తీసుకొస్తున్నామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# అమరావతిలో రివర్ ఫ్రంట్ టూరిజంపై ప్రభుత్వం ఫోకస్



**అమరావతి:** ఏపీ రాజధాని అమరావతిలో రివర్ ఫ్రంట్ టూరిజం అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. అమరావతిలో చేపట్టే టూరిజం ప్రాజెక్టులపై అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏడీసీఎల్) అధికారులతో మంత్రి నారాయణ ఈరోజు(శుక్రవారం) సమీక్ష నిర్వహించారు. అమ్యూజ్‌మెంట్ పార్క్, ఎకో టూరిజం పార్కులను పీపీపీ విధానంలో ఏడీసీఎల్ అభివృద్ధి చేయనుంది. ఈ నేపథ్యంలో అమరావతిలో రోడ్లు, భవనాల నిర్మాణం పూర్తయ్యేసరికి టూరిజం ప్రాజెక్టులు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.సీఎం చంద్రబాబు నాయుడు సూచనలను పరిగణ నలోకి తీసుకుని పర్యాటకులను ఆకర్షించేలా ప్రాజెక్టులు వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు.

ఇప్పటికే టూరిజం ప్రాజెక్టుల కోసం భూములు కేటాయించిన మిగిలిన సంస్థలు కూడా త్వరగా పనులు ప్రారంభించేలా చూడాలని మంత్రి నారాయణ సూచించారు. ఈ సమీక్షకు అమరావతి డెవల ప్మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ లక్ష్మీ పార్థసారథి, అధికారులు హాజరయ్యారు.

# ఏపీ లిక్కర్ రవాణా కేసులో ఈడీ దూకుడు




**అమరావతి:** ఏపీ లిక్కర్ రవాణా కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దూకుడుగా ఉంది. ఈ కేసుకు సంబంధించి ఈడీ విచారణ కొనసాగుతోంది. సిగ్మా సంస్థకు కేటాయించిన కాంట్రాక్టు గడువు ముగిసిన తరువాత కూడా, నిబంధనలు విరుద్ధంగా దీర్ఘకాలికంగా పొడిగించుకుంటూ వెళ్లినట్లు ఈడీ గుర్తించింది. దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం జరిగినట్లు ఈడీ అధికారులు గుర్తించారు.మద్యం రవాణా కాంట్రాక్టులు దక్కించుకున్న సిగ్మా సంస్థ, ప్రసాద్ ట్రాన్స్‌పోర్ట్ పేరుకు మాత్రమే ఉన్నాయని, వీటి ఆర్థిక లావాదేవీలన్ని రాజ్ కసి రెడ్డి, వాసు దేవరెడ్డి చేసినట్లు ఈడీ గుర్తించింది. మద్యం కేసు రవాణా చార్జీలు కింద రూ.196 వసూలు చేసి, వాటి రవాణా ఖర్చును రూ.35.57 పెంచారని ఈడీ విచారణలో తేలింది.

దీని ద్వారా వైసీపీ నేతలు రూ.195.33 కోట్లు లబ్ధిపొందారు. ఈ కుట్రకు రాజ్ కసి రెడ్డి రూపకల్పన చేయగా , నాటి బేవరెజస్ కార్పొరేషన్ ఎండీగా పదవిని అడ్డుపెట్టుకొని వాసు దేవ రెడ్డి కుట్ర అమలు చేసినట్లు ఈడీ గుర్తించింది. సిగ్మా, ప్రసాద్ ట్రాన్స్ పోర్ట్ కంపెనీలు రికార్డ్స్‌లో మాత్రమే పేర్లు ఉన్నాయి. వాటి నిర్వహణ , కాంట్రాక్టు బాధ్యతలు నిర్వహించి రాజ్ కసి రెడ్డి, వాసు దేవా రెడ్డి , వైసీపీ నేతలు లబ్ది పొందినట్లు ఈడీ అధికారులు విచారణలో వెల్లడైంది

# ఏపీలో ఎల్‌నినో ప్రభావంపై సీఎస్ సమీక్ష అధికారులకు కీలక ఆదేశాలు



**అమరావతి:** రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ సమీక్ష నిర్వహించారు. ఈరోజు(శుక్రవారం) సచివాలయంలో జరిగిన సమీక్షలో పలు శాఖల అధికారులకు సీఎస్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలూ అప్రమత్తంగా పనిచేసి ప్రాణ, ఆస్తి, పంటల నష్టాన్ని పూర్తిగా నివారించాలన్నారు. హైరిస్క్ రైతు సేవా కేంద్రాలు, మండలాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిస్థితులను ప్రతిరోజూ పర్యవేక్షించాలని సూచించారు. రైతులకు నిరంతర సాంకేతిక సలహాలు అందిస్తూ, ప్రత్యామ్నాయ పంటల సాగు, తక్కువ కాలపరిమితి పంటలు, డ్రై సోయింగ్‌ను విస్తృతంగా ప్రోత్సహించాలన్నారు. ప్రత్యామ్నాయ విత్తనాల నిల్వలు ముందుగానే సిద్ధం చేసి, అవసరమైన ప్రాంతాలకు వెంటనే అందుబాటులో ఉంచాలని ఆదేశించారుతేమలేమితో ఆహారానికి పనికిరాని పంటలను పచ్చిమేతగా వినియోగించాలని... పంట అవశేషాల దహనాన్ని పూర్తిగా నిరోధించి పశుగ్రాసంగా ఉపయోగించాలని సీఎస్ సూచించారు. మేత పంటలకు రక్షిత సాగునీరు కల్పించి, పశుగ్రాస కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మిగులు జిల్లాల నుంచి కొరత జిల్లాలకు పశుగ్రాస రవాణా వ్యవస్థను సమర్థంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి మండలంలో కనీసం ఒక పశు శిబిరం ఏర్పాటు చేసి..

పశువులకు తాగునీరు, పశుగ్రాసం, వైద్య సేవలు నిరంతరం అందు బాటులో ఉండేలా చూడాలన్నారు. పశుగ్రాస బ్యాంకులు, మొబైల్ వెటర్నరీ సేవలు, జిల్లా స్థాయి అత్యవసర కార్యాచరణ ప్రణాళికలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని తెలిపారు. అన్ని శాఖలూ సమన్వయంతో పనిచేసి క్షేత్ర స్థాయిలో చర్యల అమలుపై నిరంతరం సమీక్ష నిర్వహిస్తూ.. రైతులు, పశుపోషకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎస్ జి.సాయిప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు.

# మోదీ ఆశీస్సులు నిర్మల ఆలోచనలతో పరుగులు పెడుతోన్న ఏపీ పయ్యావుల కేశవ్

**పల్నాడు జిల్లా:** రాజకీయాల కోసం ఈ ప్రాంతంలో వైషమ్యాలు పెంచిన వాళ్లను గతంలో చూశామని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఒకే రోజున రూ.3 వేల కోట్లను కూటమి ప్రభుత్వం అందించిందని తెలిపారు. ఈరోజు(శుక్రవారం) నరసరావుపేటలో వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకుల క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను వైసీపీ అస్తవ్యస్తం చేసిందని విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చాక.. ఏ పని చేయాలన్నా ఖజానాలో డబ్బు లేని పరిస్థితి ఉండేదని అన్నారు. ప్రధాని మోదీ ఆశీస్సులు, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఆలోచనలతో ఏపీ ఇప్పుడు అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోందన్నారు. ఒక మహిళ ఇంటిని ఎలా తీర్చిదిద్దుతుందో అంతకంటే మెరుగ్గా నిర్మలా సీతారామన్ పని చేస్తున్నారని మంత్రి కొనియాడారు. '2024లో మీరు వేసిన ఒక్క ఓటు వల్లే ఏపీకి అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కు, తల్లికి వందనం, ఉచిత బస్సు, గూగుల్ వంటి కంపెనీల రాక సాధ్యమైంది' అని చెప్పుకొచ్చారు. ఏపీకి ఏ కష్టం వచ్చినా నిర్మలా సీతారామన్ ఇంటి తలుపు తట్టి సాయం అడుగుతున్నామని.. రాష్ట్రం కోసం ఏం అడిగినా కాదనకుండా కేంద్ర మంత్రి పని చేస్తున్నారని తెలిపారు. విశాఖలో ఉక్కు పరిశ్రమ పరిరక్షణకు నిర్మలమ్మ చూపిన చొరవకు



కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్డీయే ప్రభుత్వం.. రేయింబవళ్లు రాష్ట్రం కోసం పని చేస్తోందని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

**మహిళలు, యువతకు భారీగా రుణాలు: శ్రీకృష్ణదేవరాయలు**

ప్రతి గ్రామానికి కేంద్ర పథకాలు చేరాలన్నదే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్ష అని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. మహిళలు, యువత, వ్యాపారాలకు భారీగా రుణాలు ఇస్తున్నామన్నారు. మొదటిసారిగా ట్రాన్స్‌జెండర్లకు బ్యాంకు రుణాలు అందించామని తెలిపారు. అటవీ సాగుహక్కు పట్టాలు పొందిన గిరిజనులకు కూడా రుణాలు అందిస్తున్నామని చెప్పారు. బ్యాంకుల్లో ఉన్న డ్వాక్రా సంఘాల డిపాజిట్లకు వడ్డీ చెల్లించాలని.. డ్వాక్రా సంఘాల వారితో 25 మండలాల్లో 25 మెగా వాట్ల సౌరవిద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటుకు సహకరించాలని కేంద్ర మంత్రిని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు.

# ప్రియుడితో కలిసి కుమారుడిపై మహిళ దాడి బ్లేడుతో కోసి చిత్రహింసలు




**చిత్తూరు జిల్లా:** వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడనే కారణంతో ఓ చిన్నారిపై కన్నతల్లే దాడి చేసిన ఘటన చిత్తూరు జిల్లా వి.కోటలో చోటుచేసుకుంది. ఏకాంతంగా గడిపేందుకు ఇబ్బందిగా ఉందని ప్రియుడు చెప్పడంతో కుమారుడిపైనే దారుణానికి ఒడిగట్టింది. వి.కోటకు చెందిన మహిళకు ఏడేళ్ల కుమారుడు ఉన్నాడు. ఇటీవల ఎర్రచేనుకు చెందిన రాజుతో ఆమెకు వివాహేతర సంబంధం ఏర్పడింది. దీంతో తరచూ అతను వి.కోటకు వచ్చి సదరు మహిళను కలుస్తూ ఉండేవాడు. ఇద్దరూ ఏకాంతంగా గడిపేవారు.ఈ క్రమంలో వారికి బాలుడు అడ్డుగా అనిపించాడు. ఇదే విషయాన్ని ప్రియుడు ఆ మహిళకు చెప్పగా.. చిన్నారిని ఇంటి నుంచి వెళ్లగొట్టే ప్రయత్నం చేశారు. ఇందుకు అతడిని చిత్రహింసలకు గురి చేయడం ప్రారంభించారు. తరచూ విపరీతంగా కొడుతూ పైశాచిక ఆనందం పొందేవారు. చివరికి ఈరోజు (శుక్రవారం) ఇద్దరూ కలిసి చిన్నారిపై ఏకంగా బ్లేడ్‌తో దాడి చేశారు. ఇష్టమొచ్చినట్లు గాయపరిచారు. చివరికి బాలుడి మర్మాంగాలను కూడా బ్లేడ్‌తో కోశారు. దీంతో చిన్నారి తీవ్ర గాయాలతో అల్లాడిపోయాడు. విపరీతంగా అరుస్తూ ఏడవడం మొదలెట్టాడు.

ఇరుగుపొరుగు వారు హుటాహుటిన చిన్నారి వద్దకు వచ్చి చూడగా.. ఒంటినిండా రక్తపు గాయాలతో కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా గ్రామానికి చేరుకున్నారు. వెంటనే బాలుడిని కాపాడి ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు పోలీసులు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, వివాహేతర సంబంధం మోజులో కన్న కొడుకునే అత్యంత ఘోరంగా చిత్రహింసలకు గురిచేసిన తల్లిపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లి అనే పదానికే మచ్చ తెచ్చిందని, ఆమెపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# తక్కువ నాణ్యత పొగాకుకూ గిట్టుబాటు ధర టొబాకో బోర్డుకు మంత్రి అచ్చెన్న ఆదేశాలు



**అమరావతి:** ఎఫ్‌సీవీ పొగాకు కొనుగోళ్లపై వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పొగాకు కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే చర్యలపై సమావేశంలో చర్చించారు. 2026-27లో పొగాకు ఉత్పత్తి ని సుమారు 81 మిలియన్ కిలోలకు పరిమితం చేస్తూ రైతులకు అవగాహన కల్పిస్తామని మంత్రి తెలిపారు. గత నాలుగు రోజులుగా కొనుగోళ్లు ఊపందుకున్నాయని... రోజుకు 8.5 లక్షల కిలోల పొగాకు కొనుగోలు జరుగుతోందన్నారు.ప్రస్తుతం గరిష్ఠ ధర రూ.250గా ఉందని.. ధర మరింత పెరిగేలా కంపెనీలపై ఒత్తిడి తీసుకురావాలని టొబాకో బోర్డుకు మంత్రి సూచించారు. కొనుగోళ్లు వేగవంతం కావడంతో రైతులకు మరింత మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుందన్నారు. తక్కువ నాణ్యత గల పొగాకుకూ గిట్టుబాటు ధర లభించేలా కంపెనీలతో చర్చించాలని టొబాకో బోర్డు చైర్మన్, ఈడీకి మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి పాల్గొన్నారు.

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com